అమ్మాయిల మధ్యలో ఆనందరావు



'ఆనందకృష్ణ'

వగా కొట్టుకోవడం మొదలుపెట్టింది.

ప్లాటుఫారం మొదటే నిలుచున్నాడు, మిలమిల మెరిసిపోయే మల్లెపువ్వుల్లాంటి ల్లటి బట్టలతో. ముందర రెండు మూడు కంపార్టుమెంటులు రావుని దాటి వెళ్ళిపోయాయి. ఆ కంపార్టుమెంటుని చూడగానే వాళ్ళే అయ్యుంటారు అనుకుని ఆ ంపార్టుమెంటు కూడా నడవడం మొదలుపెట్టాడు.

“టినోపాల్ ఏజంటులావున్నాడే” అంది కంపార్టుమెంటు గేటుదగ్గర నిలుచున్న ఓ అమ్మాయి.

వెంటనే “బావుండదోయ్ — మన మేడమ్ బ్రదర్ స్టేషనుకి వస్తారుట......ఒక వేళ ఆయనే అయితే..”

అంతలో “ఆగండమ్మా......ఒక్కమాటు పక్కకు తప్పుకోండి” అంటూ శారద గుమ్మం దగ్గరకువచ్చి పక్కనే నడుస్తున్న అన్నయ్యను పిలిచింది

శారద పక్కనే నిలుచున్న అమ్మాయిలు ఒకరిమొహం ఒకరు చూసుకున్నారు.

రైలు ఆగడం తరువాయి శారదా ఆమెతో మరో పాతికమంది అమ్మాయిలు కిందకు దిగారు.

“అమ్మబాబోయ్. ఇంతమంది మధ్యలో తను ఒక్కడూ ఎలాగ వీళ్ళందర్నీ ఇంటిదాకా తీసుకువెళ్ళడం......!” అనుకున్నాడు రావు.

చూస్తుండగానే వాళ్ళతో వచ్చిన ప్యూనుకూలీల సహాయంతో ఓ ఎవరెస్టుశిఖరం అంత ఎత్తున హోల్డాల్సూ — సామాన్లూ పేర్చేశాడు ప్లాటుఫారంమీద. పసిఫిక్ సముద్రం అంత లోతుకి పోయినట్టయింది ఆనందరావుకి.

“నయం! నువ్వు వచ్చావు. . .అసలు నా ఉత్తరం అందిందో లేదో అని ఎంత భయపడ్డామో! నువ్వురాకపోతే ఏం చెయ్యాలో అని ఆలోచిస్తున్నాం.....”అన్నయ్యతో అంది శారద.

అమ్మాయిల మధ్యలో

ఆకొండిరావు

"అదేమిటే ...... ఓ రెండురోజులు ముందర వ్రాస్తే ఏంపోయింది చెప్పు......పైగా వచ్చిన వాళ్ళందరూ అమ్మాయిలు కూడానూ......" అన్న అన్నయ్య మాటకు,

"అసలు నిన్నటివరకూ నే వస్తాననుకోలేదురా—ఆఖరు నిముషంలో ఈ ఊళ్లో ఏర్పాట్లు చేస్తానన్నవాళ్ళు డిసీవ్ చేయడంతో అంతా నా నెత్తిన పెట్టేశారు. ఇంక తప్పక నీకు వ్రాశాను, ఏం చెయ్యాలో తోచక. అఫ్‌కోర్సు నువ్వు సహాయం చేస్తావని ధైర్యంవుండే నే వీళ్ళతోపాటు రావడానికి ఒప్పుకున్నాను" అనేసి, తన సహాధ్యాయినులు రాధా, లక్ష్మిలను పరిచయం చేసింది. ఆ సంవత్సరమే ఎడ్వొకేటుగా ఎన్‌రోల్ అయిన అన్నయ్య ఆనందరావుకి.

ఆనందరావు వాళ్ళతో మాట్లాడుతూ, తనకి చెల్లెలు ఉత్తరం ఆ సాయంత్రమే అందింది అనీ, అందువల్ల పెద్ద ఏర్పాట్లు ఏమీ చెయ్యలేకపోయానని చెప్పాడు.

"పోనీలెండి......ఈ రాత్రికి లేడీస్ వెయిటింగ్ రూమ్‌లో ఉండిపోతాము. ఎలాగా పొద్దున్న బస్సుకి వెళ్ళిపోవాలిగా" అన్నారు రాధా, లక్ష్మి.

అంతమంది అమ్మాయిలను వెయిటింగ్‌రూమ్‌లో ఉండమంటే తనని గురించి వాళ్లేమనుకుంటారు. తనకి ఆపాటి పలుకుబడి లేదంటే ఎంత అవమానం? అనుకుని,

"మీ కొలీగ్స్‌కికాని ...... మీ విద్యార్థినులకుకాని అభ్యంతరం లేకపోతే మనింట్లో మేడమీద గదుల్లో ఉందురుగాని......" శారదతో అన్నాడు ఆనందరావు.

"మాకు అభ్యంతరం అని కాదండీ...... మీకు అనవసరమైన శ్రమ అని" నసిగారు రాధా, లక్ష్మిను.

"ఏం పరవాలేదు ...... ఇదీ మా ఇల్లే. రిక్షాలు చూడరా అన్నయ్యా" అనేసింది శారద.

ప్లాటుఫారంమీద దిగిన పాతికమందీ గుణ గుణమంటూ ఏవో ఖబుర్లు చెప్పుకుంటున్నారు. ప్లాటుఫారంమీదఉన్న జనం అంతా రైల్లోంచి దిగిన ఆ పాతికమంది అమ్మాయిలవైపు — మధ్యలో ట్రిమ్‌గా తెల్లటి బట్టలతో తయారయిన ఆనందరావువైపూ చూస్తున్నారు. వంటిమీద తేళ్ళూ జెర్రెలూ పాకినట్టయింది. జడ్జీలముందు ధైర్యంగా మాట్లాడే ఆనందరావుకి ఆ క్షణంలో ఆధైర్యం అంతా ఎక్కడికో వెళ్ళిపోయింది. ఎక్కడలేని సిగ్గూ వచ్చేసింది. ముప్పైమందిలో తను ఒక్కడే మగపురుగు...ఏమిటో ఆలోచిస్తున్నాడు.

"వెళదాంరా అన్నయ్యా" శారద మాటలు ఆనందరావుని ఈ లోకంలోకి తీసుకువచ్చాయి.

"ఉ.....మరి భోజనం సంగతి.....హొటలు ఇక్కడకు దగ్గరే......

"భోజనం దార్లోనే చేశాం."

ఆ మాట అతని నెత్తిమీదనుంచి ఎంతో బరువు దింపినట్టయింది ఆనందరావుకి. హమ్మయ్య! వీళ్ళందర్నీ రోడ్డంపట హొటలుదాకా నడిపించవలసిన అవుసరంలేదు అనుకున్నాడు.

రిక్షాలు మాట్లాడి తిరిగి వస్తూన్న ఆనందరావుకి "మేడమ్ బ్రదర్ మన కొత్త ఇంగ్లీషు మేష్టారిలా లేడుటే"

"పోవే పాపం ఈయన్ని వాడితో పోల్చడమేమిటే!" అన్న మాటలు విన్పించాయి.

ఆనందరావు ఆ మాటలువిని 'లెక్చరర్స్‌నే వాడూ, వీడూ అంటున్నారు—తనని ఏమనుకుంటారో' అన్న అనుమానం పట్టుకుంది.

చూస్తుండగానే సామానంతా రిక్షాల్లోకి జేరింది.

రిక్షాలు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నాయనగా, ఓ అమ్మాయి తిన్నగా శారద దగ్గరకు వచ్చి, పక్కగా ఆనందరావు ఉన్నాడన్నైనా లెక్క చెయ్యకుండా, "మేడమ్...... నా రిక్షాలో నేనొక్కర్తెనే ఉన్నానండీ. నాకు భయమేస్తోంది......" అంది.

ఆనందరావు ధైర్యంచేసి, ఆ అమ్మాయివైపు చూశాడు. ఎందుకో ఆకర్షించింది. సన్నగా, నాజూగ్గా పొడుగ్గైన విగ్రహం—ఆ చిలిపికళ్ళతో బెదురు చూపులూ........

శారద మరో అమ్మాయిని పిలిచి, ఆ అమ్మాయి రిక్షాలోకి పంపించింది. "నయం—నన్ను తనతో పాటు కూర్చోమనలేదు ఆ అమ్మాయి" అనుకున్నాడు ఆనందరావు.

రిక్షా ఎక్కుతూ, "ఎవరే ఆ అమ్మాయి?" అన్న రావు ప్రశ్నకు "శ్యామల అని ఫైనల్ ఇయర్ చదువుతోంది. మనవాళ్లే" అంటూ జవాబిచ్చింది, నవ్వుతూ శారద, ఎందుకు అడిగాడో అర్థమయినట్లుగా.

వాళ్ళందర్నీ ఇంటిదగ్గర వదలి రావు బస్సు ఏర్పాట్లు అవీ చేసి వచ్చేటప్పటికి రాత్రి పన్నెండు గంటలు దాటిపోయింది. ఇంకా మేడమీద మెల్లిగా మాటలు విన్పిస్తున్నాయి.

"అదికాదే....తెల్లటి బట్టలు వేసుకుని ట్రిమ్‌గా తయారవ్వగానే సరా......ఆ దొంగ చూపులు ఎవరికి తెలియవు కనుక.....బుర్రోంచుకు తిరిగితే సరా......"

మేడ మెట్లెక్కుతున్న ఆనందరావుకి టక్కున బ్రేకుపడింది. ఆ మాటలు వినగానే....ఆ మాటలు తనను గురించే అంటున్నారేమో!......

"నిజమేనే. పైకిమాత్రం ఏమీ తెలియనివాడిలా కనుపిస్తాడు. మొన్న ఓరోజు క్లాసుకి కొంచెం లేటుగా వెడితే ఓ అయిదు నిముషాలు నావైపు చూడనట్టుగా నటించి, చివరకు స్టైలుగా 'గెటిన్' అన్నాడు. చచ్చేకోపం వచ్చింది నాకు" అంది మరో అమ్మాయి.

నన్ను కాదుకదా! అనుకున్నాడు ఆనందరావు. శారదను మెల్లిగా పిలిచి, బస్సు ఆరుగంటలకు వస్తుందని ఏడుగంటలకల్లా బయలుదేరిపోవాలనీ చెప్పి కిందకు దిగుతూంటే "పాపం—పన్నెండు గంటయ్యింది మేడమ్" అంది ఓ అమ్మాయి.

"మీరింకా పడుకోలేదూ—శ్యామలా......తొందరగా పడుకోండి. మళ్ళీ పొద్దున్నే లేవాలి" అన్న

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, విడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంట నే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు2.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యాను గురించిన్నీ మీరు తెలుసుకోనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY

కుటుంబము అంతకీ...

కాల్గేట్ ఆల్-పర్‌పస్ టాల్కులో వింతైన పుష్పముల, చాలసేపు ఉండే పరిమళము లభిస్తుంది

పౌడరు మరియు పేరుగాంచిన కాల్గేట్ నాణ్యత....

స్నానానంతరము, దుస్తులు ధరించే ముందు మరియు వీధిలోకి వెళ్లునపుడు, కాల్గేట్ టాల్కును మీ ఒళ్లంతా జల్లుకోండి....



మృదువైన మరియు సౌమ్యమైన యీ పౌడరు పాపాయి లేత చర్మమునకు దివ్యమైనది.



కాల్గేట్

ఆల్-పర్‌పస్ టాల్కు

CAPT-8-1-781

అమ్మాయిల మధ్యలో

ఆనందరావు

శారద మందలింపుతో అంతా నిశ్శబ్దమై పోయింది.

*　　*　　*

ఆనందరావు నిద్రలేచేసరికి ఇల్లు కళకళ్లాడుతోంది. ఎటు చూచినా అమ్మాయిలే. ఏం చెయ్యాలో తోచక, శారదను పిలచి ఆమె సహాయంతో తన కాలకృత్యాలు ముగించుకున్నాడు. ఎవరినోటంపట విన్నా "మై కేలియా చంపకా—మై కేలియా చంపకా" అన్నమాటే. ఆనందరావుకి అర్థంకాక వాళ్ళవైపు చూశాడు. ప్రతివాళ్ళదగ్గరా సింహాచలం సంపంగి పూలు......ఉహూఁ! అనుకున్నాడు. తోటలోకి వచ్చి చూశాడు. మచ్చుకి గులాబీపువ్వు ఒక్కటైనా మిగల్లేదు. బావురుమందామనిపించింది. అయినా ఏమీ అనలేక వూరుకున్నాడు.

బస్సు బయలుదేరడానికి సిద్ధంగావుంది.

"నువ్వు కూడా రాకూడదురా అన్నయ్యా...... మా బోటనీ ఎక్స్‌కర్షన్ ఎలా ఉంటుందో చూద్దువుగాని" అంది శారద.

"అవునండీ. మీరు రాకూడదూ" అన్నారు లక్ష్మీ రాధానూ.

"పోనీ వెళ్ళరా! వాళ్ళంతగా అడుగుతూంటేను" అన్నారు, అక్కడే కూర్చున్న ఆనందరావు తండ్రి.

ఆనందరావుకి వాళ్ళతో వెళ్ళక తప్పలేదు. అయిష్టంగానే ఓ ట్రావెల్‌బాగ్ పుచ్చుకుని బస్సులో కూర్చున్నాడు ముందర సీటులో. సరిగా వెనకాతలే కూర్చుంది చెల్లెలు శారద.

బస్సు రాజమండ్రి పొలిమేరలు దాటింది. బస్సులో కలకలం ఎక్కువైంది. ఏవో ఏవేవో విషయాల మీద చర్చలు జరుగుతున్నాయి. ఆనందరావు కూడా మాట్లాడుదామనుకునేవాడు. అయితే వెంటనే జ్ఞాపకం వచ్చేది. ఆ బస్సులోఉన్న సుమారు ముప్ఫై మందిలోనూ తనూ, డ్రైవరూ, కండక్టరూ, తప్ప, తక్కిన వాళ్ళందరూ అమ్మాయిలే....

"మేడమ్—వచ్చే సంవత్సరం మనం ఊటీ వెడదామండీ......"

"ఏం!......"

"అది కాదండీ—మన సరోజనికి ఈ వేసంగిలో వివాహం. ఆయన ఊటీలో ఉద్యోగం చేస్తున్నారుట......"

గొల్లుమన్నారు అమ్మాయిలంతా.

చివరకు పాటలమీదకు మళ్ళింది. "నువ్వంటే నువ్వు" అని వాగ్వివాదాల తరువాత తీయటి కంఠాలు ఒకటి తరువాత మరొకటి వినిపించాయి ఆనందరావుకి.

"పులకించని మది పులకించు—వినిపించని కథ వినిపింతూ" అంటూ చక్కగా విన్పిస్తోంది.

శారద, "అరేయ్! అన్నయ్యా పాడుతున్నది ఎవరో తెలుసా—శ్యామల" అంది మెల్లిగా రావుకి మాత్రం విన్పించేలా. రావు మొహంమీద మార్పులు శారద గమనించడానికి వీలులేకపోయింది. "ఉహూఁ!" అన్నాడు ఆనందరావు.

రోడ్డుకి రెండువైపులా దట్టంగా ఉన్నాయి [illegible] ఏవేవో గడ్డిమొక్కలు ఏరుకొంటూ మధ్యాహ్న సమయానికి వనభోజనం చేరుకున్నారు. అక్కడ ఏర్పాట్లన్నీ చేసి ఉంచడంతో......భోజనానంతరం మొక్కలన్నీ కలెక్టు చెయ్యడంకోసం బయలుదేరారు. చిగిర్చిన చెట్లు—విరబూసిన పూపొదలూ—ప్రకృతి సౌందర్యం తిలకిస్తున్నాడు ఆనందరావు.

అమ్మాయిలు జట్లు జట్లుగా విడిపోయారు శారద మొక్కలూ, స్పెసిమెన్సూ కలెక్ట్ చెయ్యడంలో పడి అన్నయ్యనూ మర్చిపోయింది. అమ్మాయిలు ప్రతి పొదలోకి దూరబడి ఏవో కొమ్మలు విరుస్తున్నారు. ఆనందరావుకి నోటి చివరదాకా వచ్చేది "పొదలలోకి వెళ్ళొద్దు ఏమయినా ఉంటాయి" అని అందా మనుకునేవాడు. మళ్ళీ అంతమంది అమ్మాయిలూ తన పిరికితనానికి భళ్ళున నవ్వుతారేమో ఆపివేసి.

ఆనందరావు మెల్లిగా నడుస్తున్నాడు. కొంతమంది అమ్మాయిలు అతనితో నడుస్తున్నారు.

"చూశావా—శ్యామలా— ఆ చెట్టుమీద వేండా మనం కలెక్టు చేసిన వాటిల్లో లేదుకదూ......"

"అవునే......ఆ చెట్టుచూస్తే మన జూఆలజీ మేడమ్ అంత లావుగా ఉంది......ఎలాగ?"

"పోని ఆయన్ని కోసి ఇమ్మంటే......"

ఈ మాటలు విన్న ఆనందరావు ఇంక ఎలాగా తప్పదనుకుని తనకు అందినంతవరకూ తీసిచ్చాడు.

"థాంక్సండీ......మీది బాటనీ గ్రూపుకాదాండీ... అంది శ్యామల.

"అబ్బే కాదండీ......నేను ఆర్ట్సువాడిని."

"అయితే ఈ ఎక్స్‌కర్షన్ మీకు చాలా డల్‌గా ఉండివుంటుంది."

"ఏంలేదండీ. .ఈ ఫారెస్టు ఏరియాలోకి రావడం నేనూ ఇదే మొదటిసారి."

ఖబుర్లు చెబుతూనేవుంది శ్యామల, మధ్య మధ్యలో ఏవో స్పెసిమెన్ కోయటంలోనో ఆనందరావు సహాయం అర్థిస్తూ సాయంత్రానికి మళ్ళీ అందరూ ఓ చోట జేరారు తెచ్చిన టిఫెన్లు తినడానికి శారద 'ఐ యామ్ సారీ అన్నయ్యా! నీ విషయమే మర్చిపోయాను" అనేసింది.

అంతలో ఓ అమ్మాయి "మేడమ్ ఇది ఏ ఫామిలీ అండి?" అంటూ ఓ మొక్క పట్టుకువచ్చింది

శారద చాలా కోపంగా చూసి, "అది స్టెప్ ట్యూబర్ కాదు. రూట్ ట్యూబర్—" అనేసి ఆ అమ్మాయిని పంపించేసింది అమ్మాయిలంతా గొల్లున నవ్వేశారు.

ఆనందరావు శారదవైపు చూశాడు: "ఎందుకు ఆ అమ్మాయిని గసురుతావని" అన్నట్టుగా.

"నీకు తెలీదురా ...... ఏవో నిక్‌నేమ్స్ పెడుతూనే ఉంటారు పాపం. మా జూఆలజీ లెక్చరర్ ఒకావిడ ఉందిలే—కొంచెం లావుగా ఉంటుంది...... అందుకని స్టెమ్ ట్యూబర్ అని నిక్‌నేమ్ పెట్టారు."

అంతలో శారదకూ—ఆనందరావుకి టిఫెన్లు తీసుకువచ్చి ఇచ్చింది శ్యామల — శారద తనలోతానే ఓ మాటు నవ్వుకుంది సన్నగా. ఆనందరావుకి "మన శ్యామల మేడమ్ బ్రదరంటే స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుందోయ్" అన్న మాటలు మెల్లిగా విన్పించాయి వరినోటంపటో.

చీకటి పడుతోందనగా మళ్ళీ లాడ్జికి (వాళ్ళకి ఇచ్చిన స్కూలు)కి జేరుకున్నారు. ఆనందరావుకి అమ్మాయిలు తనకు చేస్తున్న మర్యాదలు చూస్తే తను బియ్యే చదువుకునేటప్పుడు తన్నక్లాసులో ఉన్న ఒక్క అమ్మాయికే తన క్లాసువాళ్ళు చేసిన మర్యాదలు జ్ఞాపకం వచ్చాయి.

ఆనందరావుని ఆ వెన్నెలరాత్రి ఆ ప్రకృతి సౌందర్యం నిద్ర పోనివ్వలేదు. ఏవేవో ఆలోచిస్తూ పడుకున్నాడు.

దివాళాతీసిన ఒక సర్కస్ కంపెనీ తాలూకు వస్తువులన్నీ వేలంవేస్తున్నారు. చివరకు ఒక పెద్దపులిమీద పాటపాడుతున్నారు. ఒక్కచిక్కిన పెద్దమనిషి ఒకడు ఆపులిని కొన్నాడు

"అది నీ కెందుకయ్యా? దాన్ని చూస్తే భయం వెయ్యటం లేదా?" సర్కస్ కంపెనీ యజమాని ఆశ్చర్యపోతూ అతణ్ణే అడిగాడు.

"భయం దేనికి? ఏదో తోడుగా పడి ఉంటుందని కొన్నాను. మా ఆవిడ ఈమధ్యనే చచ్చిపోయిందికదూ! ఒంటరిగా ఉండలేకపోతున్నాను."

రమాదేవి (చిలకలపూడి)

అతడు నిద్ర పోతున్నాడనుకొని, మెల్లిగా మాట్లాడుకుంటున్నారు అమ్మాయిలు.

"ఇదేమిటి......ఇంత కుర్రాడిలా ఉన్నారు—అడ్వకేటుట" అంటోంది ఓ అమ్మాయి.

"పాపం సహాయం చేసే మనిషేనే. ఎన్నో స్పెసిమెన్స్ తీసిచ్చాడు నాకు......చాలా సింపుల్‌గా ఉన్నారు కదూ—ఎడ్వొకేట్ అన్న మాట కూడా మర్చిపోయి చెట్లు కూడా ఎక్కి స్పెసిమెన్స్ కలెక్ట్‌చేసి ఇచ్చారు."

"మనని చూసి అలా కంగారుపడిపోతారెందుకే?"

"ఓ ముప్ఫైమంది అబ్బాయిల మధ్యలో నువ్వొక్కత్తెవూ ఉంటే అర్థం అవుతుంది కంగారు పడటం ఎందుకో......"

"మన శ్యామల బస్సు దిగింది మొదలు ఆయన కూడానే తిరుగుతోందోయ్!"

"ఏమ్! ..."

చిన్నగా నవ్వులు విన్పించాయి ఆనందరావుకి.

మర్నాడు మళ్ళీ అడవులంపట తిరుగుతూంటే ఆనందరావుకి కొంచెం కొంచెం భయం వదిలిపోయింది.

రాజమండ్రి తిరిగిరాగానే ధవళేశ్వరం ఆనకట్ట కడియం పూలతోటలూ చూడటానికి బయలుదేరారు. ఈసారి కూడా ఆనందరావుకి వాళ్ళతోపాటు పోక తప్పలేదు......

ఆనకట్టదగ్గర బస్సు ఆగింది. అమ్మాయిలందరూ ఆనకట్టువైపు పరుగెత్తారు. ఆనందరావు, "శారదా—నీరు పాకుడు కట్టింది—జారుతారు జాగ్రత్త" అన్నాడు శారదతో అంటున్నట్టుగా అందరికీ విన్పించేలా.

టక్కున ఆగిపోయారు ఆ అమ్మాయిలందరూ, ఏదో ఆఫీసరు ఆర్డరు ఇచ్చినట్టుగా.

"అన్నయ్యా! నువ్వు ముందర నడువు—మేం వెనకాతల వస్తాం" అంది శారద.

నీరు పాకుడుకట్టి ఉంది. ఏమాత్రం అజాగ్రత్తగా కాలువేసినా కాలు జారుతుంది.

'ఇంతమంది అమ్మాయిల్లో ఏ ఒక్కరైనా జారి పడుతే........అమ్మో ఏమవుతుంది?" ఆలోచిస్తూ నడుస్తున్నాడు ఆనందరావు.

అంతలో జర్రుమని జారిన చప్పుడు విని వెనక్కి తిరిగాడు ఆనందరావు. సరిగా అదే సమయానికి జారి పడిపోబోతున్న ఓ అమ్మాయి ఆనందరావునికి ఆను కుంది. ఆ పాతికేళ్ళ ఆనందరావు హృదయంలో కలుక్కుమన్నట్లయింది. అమ్మాయిలందరూ గొల్లున నవ్వేశారు.

"ఐ యామ్ సారీ అండీ" అంటూ సర్దుకుంది ఆ అమ్మాయి.

"అయినా శ్యామలా ఒళ్లు పంపూ తెలియక్కర్లేదూ......ఆయన చెబుతూనే ఉన్నారుకదా—జాగ్రత్తగా నడవమని. పడితే ఏ మయ్యేది చెప్పు" గట్టిగా మందలించింది లక్ష్మి.

ఆనందరావువైపు చూసి చిన్నగా నవ్వింది. శారద.

రాజమండ్రి స్టేషన్లో—రైలు బయలు దేరడానికి సిద్ధంగావుంది. అధ్యాపకులు—విద్యార్థినులూ ఆనందరావుకి ఒక్క కంఠంతో థేంక్స్ చెప్పారు. రాధా, లక్ష్మి, రావు ఆ ఎక్స్‌కర్షన్‌కి రావడంవల్ల వాళ్ళకి ఎంతో సహాయంగా ఉందన్నారు.

ప్లాటుఫారంమీద శారదా, ఆనందరావూ నిలుచున్నారు. "అన్నయ్యా చెప్పడం మరచిపోయాను. ఆ శ్యామలా వాళ్ళ నాన్నగారు ఆ అమ్మాయికి ఈ వేసంగి శలవుల్లో పెళ్ళి చేసేద్దామనుకుంటున్నారు.... ఏమంటావ్. ఆయన్ని పంపించమంటావా?" కొంటెగా నవ్వుతూ, మెల్లిగా ప్రశ్నించింది శారద.

ఆనందరావు జవాబుగా చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు. గంట కొట్టడంతో శారద కూడా కంపార్టుమెంటులోకి ఎక్కిపోయింది. కదులుతున్న రైలు కిటికీలోంచి శ్యామల తన వైపే చూస్తూండటం గమనించాడు రావు ...... తేలికైన హృదయంతో హమ్మయ్య! అనుకుని ఇంటికి మళ్ళాడు రావు తన చేతులకు పట్టిన చెమటను తుడుచుకుంటూ.

★